9 నుండి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రచారం

జీవీఎంసీ కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: జీవీఎంసీ పరిధిలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రచార కార్యక్రమాన్ని ఐ.ఇ.సి. ప్రచార రథం ద్వారా 40 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు, అందులో మొదటి విడతగా డిసెంబర్ 9 నుండి 15వ తేది వరకు 14 ప్రదేశాలలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రచారం జరుగుతుందని జీవీఎంసీ కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ తెలిపారు. "విక సిత్ భారత్ సంకల్ప యాత్ర" అనేది అన్ని గ్రామ పంచాయతీలు, నగర పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల లక్ష్యాలతో దేశ వ్యాప్తంగా భారత ప్రభుత్వ పథకాల సంతృప్తత సాధించడానికి అవుట్ రీచ్ కార్యకలాపాల ద్వారా అవగాహన పెంచడానికి దేశ వ్యాప్త ప్రచారం కార్యక్రమాలు జరుగు తాయన్నారు. జీవీఎంసీ పరిధిలో 8 జోన్లలో 40 రోజుల పాటు ఐఈసి వ్యాన్ ద్వారా ఈ కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించేందుకు మొదటి విడతగా 14 ప్రదేశాలలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రచారం కొరకు షెడ్యూల్ రూపొందించడమైనదని తెలిపారు.

అరకులోయ అసెంబ్లీ ఇన్‌చార్జి దొన్నుదొర నియామకంపై హర్షం

విశాలాంధ్ర - అనంతగిరి: అల్లూరి జిల్లాలోని అరకులోయ ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గానికి సివెరి దొన్నుదొరను నియమించడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఏజెన్సీ ముఖద్వారం చిలకలగెడ్డ వద్ద టీడీపీ అభిమానులు భారీగా స్వాగతం పలికారు. రాబోవు అసెంబ్లీ ఎన్నికలకు పార్టీ విజయంపై తమ వంతు కృషి చేయాలని టీడీపీ అధిష్టానం దొన్నుదొరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియ మించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ విజయానికి కార్యకర్తలు అందరితో కలిసికట్టుగా పనిచేస్తానని అన్నారు. ఈ కార్య క్రమంలో సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నేడు ఏయూ పూర్వవిద్యార్థుల వార్షిక సమావేశం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వవిద్యార్థుల వార్షిక సమావేశం వేవ్స్ 2023ని శనివారం జరగనుంది. మధ్యాహ్నం మూడు గంటల నుంచి బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్ వేదికగా ఈ వేడుకను నిర్వహిస్తారు. ముఖ్య అతిథిగా టాటాసన్స్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ హాజరు కానున్నారు. మధ్యాహ్నం 3 నుంచి 7 గంటల వరకు బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్లో కార్యక్రమం జరుగుతుందన్నారు. ఏయూ ఆలుమ్ని అసోసియేషన్ వ్యవస్థాపక చైర్మన్, జిఎంఆర్ గ్రూప్ సంస్థల అధినేత జి.ఎం.రావు అధ్యక్షత వహిస్తారు. టాటా సన్స్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ ఏయూలో స్టార్టప్ ఇంకుబేషన్ సెంటర్ని, పలు ప్రయోగశాలలు సందర్శిస్తారు. అనంతరం ప్రత్యేక సావనీర్‌ను వేదికపై ఆవిష్కరిస్తారు. శనివారం ఉదయం ప్రతీ విభాగంలో పూర్వవిద్యార్థుల సమ్మేళనాలు నిర్వహిస్తారు.

హక్కుల కోసం కలిసికట్టుగా పోరాడాలి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: అంబేడ్కర్ ఆశయ సాధన కోసం కలిసికట్టుగా పని చేయాలని కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం అన్నారు. అంబేడ్కర్ మెమోరియల్ సొసైటీ రూబీ జూబ్లీ(40ఏళ్ల) వేడుకల్లో భాగంగా శుక్రవారం అంబేడ్కర్ భవన్లో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. ఎంతో కష్టపడి తాము ఈ స్థాయికి వచ్చామని బాధ్యతాయుతంగా పని చేస్తేనే హక్కులు సాధించగలమన్నారు. మాజీ వీసీ, యూపీఎస్సీ మాజీ చైర్మన్ ఆచార్య కేయస్. చలం అధ్యక్ష ఉపన్యాసం చేస్తూ దేశంలో మూడు అగ్రకులాలే ఆధిపత్యం, అధికారం చెలాయి స్తున్నాయన్నారు. దేశంలో దళితులు 15 శాతం ఉన్నప్పటికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఒక శాతమే దక్కాయి అన్నారు. ఆదాయంలో కూడా దళితులు అత్యల్పంగా ఉండాలని తెలిపారు. దళితులు 90 శాతం మంది ఉపాధి అవకాశాలు లేకుండా ఉన్నార న్నారు. కులాల ఆధిపత్యం పోతేనే రాజ్యాంగం ప్రకారం మన హక్కులు సాధించగలమన్నారు. అంబేడ్కర్ మెమోరియల్ సొసైటీ అధ్యక్షుడు బొడ్డు కళ్యాణ్‌రావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో భవనం కార్యదర్శి జేవీ ప్రభాకర్, సత్యనారాయణ, ఆచార్య విడి సత్యపాల్, సీపీఎం జిల్లా కార్యదర్శి లోకనాథం, డాక్టర్ జయరాజ్, భవనం వ్యవస్థాపకులు రాజారావు, ఐఆర్ఎస్ అధికారి జంగాలయ్య పాల్గొన్నారు.

నిరుద్యోగులను మోసం చేస్తున్న జగన్

ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు



విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: నిరుద్యోగులకు సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు అన్నారు. శు క్రవారం జిల్లా టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో నిరుద్యోగులను జగన్ మోసం చేస్తున్నారని, ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి జగన్ మాట తప్పారన్నారు. ఎన్నికలకు 3 నెలల ముందు గ్రూప్ 2 నోటిఫికేషన్ ఇవ్వడం ఏమిటి? విద్యార్థులు ఎలా చదువుకుంటారు? అని ప్రశ్నించారు. 5 సంవత్సరాలు నుంచి నోటిఫికేషన్లు ఇవ్వలేదని కాబట్టి వయో పరిమితి పెంచాలన్నారు. జగన్ నిర్వాకం వలన రోజుకి ఒక నిరుద్యోగి ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. రైల్వే జోన్‌పై జగన్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు అని అన్నారు. ఈ సమావేశంలో విశాఖ జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, పార్లమెంట్ అభ్యర్థి శ్రీ భరత్ పాల్గొన్నారు.

మిచౌంగ్ తుఫానుతో నేల వాలిన పంట పొలాలు

విశాలాంధ్ర - పద్మనాభం: మిచౌంగ్ తుఫాన్‌తో నేల వాలిన పంట పొలాలను విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం విశాఖ జిల్లా కిసాన్ మోర్చ బృందం పర్యటించింది. ఈ సందర్భంగా ప్రసాదరావు పట్నాయక్ రైతులతో మాట్లాడారు. పద్మనాభం మండలంలో పాండ్రంగి, మునివానపాలెం, రెడ్డి పల్లి, చిన్నపురం కాకుండా ఈ మూడు మండలాల్లో వరి రైతులను మిచాంగ్ తుఫాన్ నిలువునా ముంచేసిం దన్నారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం మండల పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి మహంతి అప్పల రమణ, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు, విశాఖ జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు సారిక ప్రకాశ్, కిసాన్ మోర్చ కార్యదర్శులు కలగళ్ళ పేర్రాజు, పాండ్రంగి కృష్ణా, మహంతి సీతమ్మ, మచ్చరాము, చందక జట్లయ్య పాల్గొన్నారు.

వరద బాధితులకు బైరా ఫౌండేషన్ సహాయం

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలోని వెంకటాపురం పెనుగొల్లు గ్రామాల్లో వరద బాధితులకు బైరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు 200 మందికి నిత్యాసరవస్తులు సహాయం అందించారు. ఈ సందర్భంగా బైరా ఫౌండేషన్ డైరెక్టర్ బషీర్ మాట్లాడుతూ వరద వల్ల నష్టపోయిన ప్రజలకు ఎంతో కొంత సహాయం అందిం చాలని మా ఫౌండేషన్ చైర్మన్ దిలీప్ చక్రవర్తి ఆదేశిం చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్య క్షులు అమలకంటి అబద్ధం, టిడిపి సీనియర్ నాయకులు ఎస్.వెంకటరాజు, గుర్రం రామకృష్ణ, గోరంట్ల సత్తిబాబు (ఆశ), ఆకేటి శాంతి, గ్రామ స్వరాజ్యసమితి కార్యదర్శి బద్ది రాము తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్ పాదయాత్రపై ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర - పాయకరావుపేట: తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర ఈనెల 11వ తేదీ నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో టీడీపీ నాయకులు ఇంటింటికి తిరిగి ఆహ్వానం పలుకుతున్నారు. పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మల్లపురెడ్డి రమాకుమారి ఆధ్వర్యంలో పట్టణంలోని నాగరాజుపేలో ఇంటింటికి తిరిగి నారా లోకేష్ పాదయాత్ర వివరిస్తూ బొట్టు పెట్టి ఆహ్వానం పలుకుతున్నారు. పాదయాత్రను విజయవంతం చేయాలని కోరుతున్నారు. ఈకార్యక్ర మంలో పార్టీ మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, చింతకాయల రాంబాబు, వేములపూడి అప్పారావు, చిరుకూరి పేర్రాజు, ఎం.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 58వ వార్డులో పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త, ఏపీ ఎంఎస్ఎంఈడిసి చైర్మన్ ఆనంద్ కుమార్ చేతుల మీదుగా కార్పొరేటర్ గులిగిందల లావణ్య, వార్డ్ అధ్యక్షులు గులిగిందల కృష్ణ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ గులివిందుల లావణ్య, వార్డు అధ్యక్షులు గులివిందుల కృష్ణారావు, సీనియర్ నాయకులు దాట్ల శ్రీనివాసరాజు, నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలి

మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి

విశాలాంధ్ర - పరవాడ: యువగళం పాదయాత్రను విజయవంతం చేసేందుకు భారీగా తరలిరావాలని మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పరవాడ మరిడిమాంబ కల్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన నియోజకవర్గం సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. త్వరలో పెందుర్తిలోకి ప్రవేశించనున్న లోకేష్ చేపట్టిన యువగళం పాతయాత్రలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని లోకేష్‌కు ఘన స్వాగతం పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాద యాత్ర పరిశీలకులు ఇక్బాల్, దత్తు లక్ష్మణ రావు, కార్పోరేటర్లు రౌతు శ్రీనివాస్, మొల్లి ముత్యాల నాయుడు, నాయకులు గండి రవి కుమార్, మాసవరపు అప్పలనాయుడు, భరణికాన బాబురావు, పైల ముత్యాలనాయుడు, రెడ్డి నారాయణరావు, గండి దేముడుబాబు, కోటాన అప్పారావు, అట్టా సన్యాసి అప్పారావు, కరక దేముడు, వియ్యపు చిన్నా, పాల అచ్చిల నాయుడు, బంధం వెంకటరమణ, మిడతాడ మహాలక్ష్మీనాయుడు, మడక పార్వతి, కాళ్ల వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించాలి

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి

విశాలాంధ్ర - చింతపల్లి: మిచౌంగ్ తుఫాను ప్రభావంతో పంటలు నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించి ప్రభుత్వమే అన్ని విధాల ఆదుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ అన్నారు. ఆ పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణతో కలసి శు క్రవారం చింతపల్లి వచ్చిన ఆయన పార్టీ శ్రేణులతో సమావేశమై మాట్లాడారు. మిచౌంగ్ తుఫాను కారణంగా గిరి రైతాంగం అతలాకుతలమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సుమారు 11 జిల్లాలను అప్రమత్తం చేసినా అంతకుమించి జిల్లాలు ఈ తుఫాను ప్రభావానికి గురయ్యాయన్నారు. ఇందులో అల్లూరి జిల్లా కూడా ఉందన్నారు. అల్లూరి జిల్లాలో గిరి రైతాంగం పంటలు వేసే సమయంలో సకాలంలో వర్షాలు లేక పంట చేతికి వచ్చే సమయంలో తుఫాను ప్రభావంతో గిరి రైతులు అన్ని విధాల నష్టపోయారన్నారు. వేలాది ఎకరాలలో పంటలు నష్టపోయిన గిరి రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాల ఆదుకోవాలన్నారు. తక్షణమే సంబంధిత ఉన్నతాధికారులతో పంట నష్టంపై సర్వే నిర్వహించి నష్టపోయిన రైతాంగానికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు షేక్ రహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన గని విశాలాంధ్ర

మాజీ ఎంపీ డాక్టర్ డివిజి శంకరరావు

విశాలాంధ్ర - విశాఖ: సాహిత్య విస్తరణలో విశాలాంధ్ర చేసిన కృషి అద్వితీయమని, విజ్ఞాన గని విశాలాంధ్ర అని ప్రముఖ రచయిత, కవి, మాజీ ఎంపీ డాక్టర్ డివిజి శంకరరావు కొనియాడారు. విశాలాంధ్ర విశాఖ 22వ పుస్తక మహోత్సవ ప్రాం గణాన్ని శుక్రవారం సాయంత్రం ఆయన సందర్శిం చారు. చిన్నతనం నుండి విశాలాంధ్రతో తనకు అనుబంధం ఉందని, మంచి విజ్ఞానం పెంపొం దించే పుస్తకాలు విశాలాంధ్రలో అందు బాటులో ఉంటాయని అన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో తెలుగు సాహిత్యాన్ని పెంపొందించేందుకు విశాలాం ధ్ర కృషి చేసిందన్నారు. పుస్తక పఠనంతో మానసిక ఉల్లాసంతో పాటు మనిషి ఉన్నతికి దోహదపడు తుందని అభిప్రాయపడ్డారు. విశాలాంధ్ర విశాఖ 22వ పుస్తక మహోత్సవ సాహిత్య కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సాయంత్రం బుక్ మ్యాజిక్ సంస్థ ఆధ్వర్యంలో కవులు, రచయితలు, పాఠకులతో పుస్తక పఠనం ప్రాముఖ్యత, పఠనం ద్వారా కలిగే ప్రయోజనాలు తదితర అంశాలపై చర్చా గోష్ఠి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుక్ మ్యాజిక్ నిర్వాహకులు గోపిచంద్, హరి మాదాల, రచ యితలు మేడా మస్తాన్ రెడ్డి, పి.శ్యాంసుందర్, ఉప్పల అప్పలరాజు, వెలమల సిమ్మన్న, బండి సత్యనారాయణ, క్షేత్రపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ స్ఫూర్తితోనే చిత్ర నిర్మాణం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఉద్యమ స్ఫూర్తితో, ప్రజాకవి, పోరాటయోధుడు గద్దర్ ఆదేశాల మేరకు ఈ చిత్ర నిర్మాణం జరిగిందని దర్శకుడు, నిర్మాత, నటుడు పీపుల్ స్టార్ పి.సత్యారెడ్డి అన్నారు. స్టీల్‌ప్లాంట్లో కొవ్వొత్తులు జంక్షన్ వద్ద చిత్ర యూనిట్, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో చిత్ర యూనిట్ చిత్ర విశేషాలను స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులతో పంచు కున్నారు. ఈ సందర్భంగా పి.సత్యా రెడ్డి మాట్లా డుతూ విశాఖ ఉక్కు తెలుగు వారి హక్కు అనే ఉద్యమ స్ఫూర్తితో ఈ చిత్ర నిర్మాణం జరిగిందని అన్నారు. ఈ చిత్రాన్ని డబ్బు కోసం నేను నిర్మించలేదని ఉద్యమ అభివృద్ధికి దోహదపడుతుం దన్నారు. దీని ప్రీ రిలీజ్ ఫంక్షన్ ఈనెల 13న ఉంటుందని, దీనిని ఈనెల 15వ తారీఖున ప్రేక్షకులకు ముందుకు వస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో నటి పల్సర్ ఝాన్సీ, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కన్వీనర్ కెఎస్ఎన్ రావు, కోకన్వీనర్ జె.అయోధ్యరామ్, ప్రతినిధులు కారు రవణ, వై.మస్తానప్ప, డి.సురేష్ బాబు, వరసాల శ్రీనివాస్, డేవిడ్, నమ్మి సింహాద్రి, సిహెచ్ సన్యాసిరావు, పరంధా మయ్య, పుల్లారావు, వి.ప్రసా ద్, రాజా, నమ్మి రవణ, మెహర్ పాల్గొన్నారు.

పకడ్బందీగా ఓటరు జాబితా రికార్డులు

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: పకడ్బందీగా ఓటరు జాబితా రికార్డులు నిర్వహించాలని ఓటరు జాబితా పరిశీలకులు ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామలరావు అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజక వర్గాల ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులు, బూత్ స్థాయి అధికారులతో ఓటరు జాబితా తయారీ, రికార్డులు నిర్వహణపై శు క్రవారం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఓటరు జాబితా సవరణ బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. బూత్ స్థాయి అధికారులు ఎన్నికల జాబితా రికార్డులు నిర్వహణలో తగిన జాగ్రత్తలు పాటించాలని ఆదేశించారు. కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ కలెక్టర్ సుమిత్ కుమార్, జాయింట్ కలెక్టర్ జె. శివ శ్రీనివాసు, ఐటీడీఏ పీఓ వి.అభిషేక్, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్, జిల్లాలోని 22 మండలాల తహశీల్దారులు, బూత్ స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కాఫీ రైతులకు మేలు జరిగేలా ప్రణాళిక

కేంద్ర కాఫీ బోర్డు సీఈవో డా. కేజీ జగదీశ

విశాలాంధ్ర - చింతపల్లి: ఆదివాసీ గిరిజన కాఫీ రైతులు అధిక దిగుబడులు సాధించి, గరిష్ట ఆదాయం పొందేందుకు ఐదేళ్ల ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్టు బెంగళూరు కేంద్ర కాఫీ బోర్డు సీఈవో డాక్టర్ కేజీ జగదీశ అన్నారు. మన్యంలో సుడిగాలి పర్యటన చేసిన ఆయన చింతపల్లిలో ఎకో పల్పింగ్ యూనిట్‌ను సందర్శించారు. గిరిజన రైతులు సాగు చేస్తున్న కాఫీ తోటలను పరిశీలించి మాట్లాడారు. పాడేరు ఐటీడీఏ సహకారంతో ఎకో పల్పింగ్ యూనిట్ కాఫీ రైతులకు అందిస్తున్న సేవలు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. చింతపల్లిలో అంతర్జాతీయ విఫణి కేంద్రం ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. విఫణి కేంద్రం అందుబాటులో ఉంటే దేశ, విదేశీ వర్తకులు ఇక్కడికి వచ్చి నేరుగా రైతులు పండించిన కాఫీ గింజలను కొనుగోలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా

విశాలాంధ్ర - యస్.రాయవరం: పాత నేరస్తులుపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు అనకాపల్లి జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలో అడ్డు రోడ్డులో ఉన్న నక్కపల్లి సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసి మాట్లాడారు. చోరీలు జరగకుండా ప్రత్యేక దృష్టిసారించామని పాత నేరస్తులు కదలికలపై తమ సిబ్బంది అప్రమత్తంగా ఉంటున్నారని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా వేస్తామన్నారు. అంతకుముందు సర్కిల్ పరిధిలో కేసులు వివరాలు క్రైమ్ రేట్‌పై ఆరా తీసి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నర్సీ పట్నం ఏఎస్పీ అధితిరాజ్ సింగ్ రాణా, నక్కపల్లి సీఐ జి.అప్ప న్న, ఎస్సై పొన్నాడ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను ఆదుకోవాలి

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: మిచౌంగ్ తుఫాను ప్రభావంతో మృతి చెందిన గిరిజనులను ఆర్థికంగా ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు ఆమ్ ఆద్మీ పార్టీ అల్లూరి జిల్లా ఇన్చార్జి సుజాత సల్మాన్ శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. అనంతగిరి మండలం బింపోలు పంచాయతీ లువ్వగెడ్డ ఉధృతిలో గల్లంతై మృతి చెందిన గేమ్మిలి లక్ష్మి, నెమలి కుమార్, మిర్యాల కమల మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా 25 లక్షల పరిహారాన్ని చెల్లించాలని కోరుతూ కలెక్టర్‌కు వినతిని సమర్పించినట్లు ఆమె తెలిపారు. అలాగే లువ్వ గెడ్డ తుపాను ప్రభావానికి వంతెన పూర్తిగా మరమ్మతులకు గురైందని తక్షణమే నిధులు విడుదల చేసి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరారు.

నిలిచిన నీటితో ప్రజల ఇబ్బందులు

విశాలాంధ్ర - గొలుగొండ: గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ ఏఎల్ పురం గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో చిన్నపాటి వర్షాలకు నీరు అంతా రోడ్లపై నిలిచిపోయి రాకపోకలకు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల తుఫాన్ కారణంగా కురిసిన వర్షాలు వల్ల వినాయక వీధుల్లో రోడ్లపై నీరు నిలిచిపోవడంతో దోమల ఉధృతి మరింతగా పెరిగింది. పంచాయతీ అధికారులకు తెలియజేసినా ఎటువంటి స్పందన లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పంచాయతీ పాలకవర్గం స్పందించి రోడ్డుపై నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

నేత్రపర్వంగా నిత్య కల్యాణం

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి నిత్య కల్యాణం నేత్రపర్వంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో పూజలు చేశారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

అంగన్వాడీ కేంద్రానికి బియ్యం వితరణ

విశాలాంధ్ర - నక్కపల్లి: మండలంలో ఇటీవల మిచౌంగ్ తుఫాన్ కారణంగా నక్కపల్లి వీవర్స్ కాలనీ ఏరియాలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో వర్షానికి తడిచి స్టాక్ పాడైపోయినందున కాలనీ యువ నాయకులు 25 కేజీల బియ్యం అందించినట్లు అంగన్వాడీ కార్యకర్త దుర్గ రాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ మామిడి వరహాల బాబు, కల్లూరి మహేష్, గుద్దటి త్రిమూర్తులు, చేపల లోవరాజు తదితులున్నారు.

సీఐని కలిసిన ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర - జి.మాడుగుల: మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళా పోలీసులు కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రమేష్‌ని కలిశారు. గ్రామాల్లో తుఫాన్ కారణంగా పంట నష్టం, నేలకూలిన ఇళ్లపై సీఐకి వివరించారు. గ్రామస్తులు ఎవరైనా గంజాయి పండించడం గాని, రవాణా చేయడం, వారికి సహకరించినా గాని చర్యలు తీసుకుంటామని సర్పంచ్‌లకు సీఐ చెప్పారు.

అనాధ ఆశ్రమంలో పిల్లలకు అన్నదానం

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలం ముచ్చర్ల గ్రామపంచాయతీకి చెందిన శ్రీ దుర్గా ట్రాన్స్‌పోర్ట్ యజమాని షినగం బంగారు నాయుడు లక్ష్మీ దంపతులు తాళ్లవలస చిన్నపిల్లల అనాధాశ్రమంలో సుమారు 25 మంది పిల్లలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమంలో పిల్లలకు అన్నదానం చేయడం చాలా ఆనందంగా ఉందని బంగారు నాయుడు దంపతులు తెలిపారు.

పర్యావరణాన్ని పరిరక్షించే ప్రాజెక్టులు చేపట్టాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట: పర్యావరణాన్ని పరిరక్షించే ప్రాజెక్టులు చేపట్టే విధంగా రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ యంగ్ లీడర్స్, సబల సభ్యులు చర్యలు చేపట్టాలని రోటరాక్ట్

డిస్ట్రిక్ట్ గవర్నర్ రావూరి సుబ్బారావు అన్నారు. స్థానిక శ్రీ ప్రకాష్‌లో ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో కళ్ల ముందు ఉన్న సమస్య పర్యావరణం అన్నారు. అటువంటి పర్యావరణాన్ని కాపాడుకు నేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సేవా గుణం, పరిపాలన, ఆర్గనైజింగ్, సమన్వయం, కమ్యూనికేష్ నైపుణ్యా లను మెరుగు పర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి సీహెచ్ విజయ్ ప్రకాష్, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ జి.బుచ్చిరాజు, రోటరీక్లబ్ ప్రెసి డెంటు కెఎల్ఎన్ఎస్ వర్మ, కార్యదర్శి కె.కిషోర్‌రెడ్డి, రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ యంగ్ లీడర్స్ ప్రెసిడెంటు ఆర్‌టిఆర్ షణ్ముఖ్, సబల ప్రెసిడెంటు రీనా ప్రణవి తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల్లో వరుసగా హుండీలు చోరీ

విశాలాంధ్ర - కె.కోటపాడు: మండలంలోని గుల్లేపల్లి గ్రామంలో పలు దేవాలయాల్లో హుండీలు గురువారం రాత్రి చోరీకి గురయ్యాయి. ఆ గ్రామంలో గల మరిడిమాంబ, దుర్గాల అమ్మవారు, సాయిబాబా ఆలయం, ఆంజనేయ స్వామి గుడిలో ఉన్న హుండీలను వాటికి ఉన్న తాళాలను పగుల గొట్టి అందులో ఉన్న నగదును అపహరించారు. కొన్ని గుడులు గ్రామ శివారులో ఉన్నాయి. గ్రామం మధ్యలో ఉన్న సాయిబాబా ఆలయంలో ఉన్న హుండీలో ఎక్కువ నగదు ఉంటుందని, అక్కడ కూడా చోరీ జరగడం పట్ల గ్రామస్తులు ఆందోళన చెందు తున్నారు. దీంతోపాటుగా ఆర్లి గ్రామంలో గల పైడిమాంబ ఆలయంలో ఉన్న హుండీ కూడా చోరీకి గురైందని ఆర్లే గ్రామస్తులు తెలిపారు. గుల్లిపల్లి గ్రామంలో దుర్గాలమ్మ అమ్మవారి ఆలయం ప్రక్కన ఉన్న మలి రెడ్డి నాగేశ్వరరా కు చెందిన మూడు ట్రాక్టర్లకు గల బ్యాటరీలను 15 రోజుల క్రితం అపహరణకు గురైందని నాగేశ్వరరావు స్థానిక విలేకరుల వద్ద వాపోయారు. కాగా హుండీల చోరీ విషయమై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రిలో ఐ - స్టెంట్ శస్త్రచికిత్స

విశాలాంధ్ర - పెందుర్తి: శంకర్ ఫౌండేషన్ కంటి ఆసువత్రిలో గ్లకోమా నివారణకు అవసరమైన అరుదైన గ్లూకోస్ ఐ- స్టెంట్ శస్త్రచికిత్సను వైద్యులు విజయవంతంగా నిర్వహించినట్లు ఆసువత్రి డిజిఎం కమ్మెళ్ల బంగార్రాజు తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రజలకు అధునాతన వైద్యం అందించే ప్రక్రియలో భాగంగా గ్లకోమా నివారణకు గ్లూకోస్ ఐ స్టెంట్ అనే అతి చిన్న పరికరాన్నికంటిలో అమర్చే అరుదైన శస్త్రచికిత్సను శంకర్ ఫౌండేషన్ ఆసువత్రి విజయవంతంగా నిర్వహించి ఘనత సాధించిందని ఆయన తెలిపారు. గ్లూకోస్ ఐ స్టెంట్ అనే పరికరం అమెరికా ఎఫ్. డి. ఏ. ద్వారా 2012 లో అనుమతి పొంది తరువాత దానిని ఆధునీకరించి 2018 లో మరింత చిన్నది, సురక్షితమైన సమర్ధవంతమైన పరికరంగా వినియోగంలోకి తీసుకొచ్చినట్లు వెల్లడించారు. ఈ శస్త్రచికిత్సద్వారా గ్లూకోమా రోగులలో కంటి లోపల ఒత్తిడిని గణనీయంగా తగ్గించగలమని తద్వారా గ్లూకోమా వ్యాధిని అదుపులో వుంచదానికి దోహదపడుతుందన్నారు. శంకర్ ఫౌండేషన్‌లో ఈ శస్త్రచికిత్సను మొదటిసారిగా విజయవంతంగా నిర్వ హించడం ద్వారా అధునాతన వైద్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నట్లు బంగార్రాజు ప్రకటించారు. ఈ శస్త్రచికిత్స గ్లూకోస్ ట్రాబెక్యులర్ మైక్రో బైపాస్ టెక్నాలిజీ ద్వారా రెండు బైపాస్ మార్గాలు ఏర్పరిచి కంటిలోపల ద్రవాన్ని స్క్లెమ్న్ ద్వారం ద్వారా ప్రవహించడానికి ఈ స్టెంట్ ను అమర్చడం జరుగుతుందని తెలిపారు.

వరద బాధితులకు సేవా మద్దతును ప్రకటించిన టీవీఎస్ మోటర్ కంపెనీ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: తమిళనాడు, పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్‌లోని వరదల బారిన పడిన జిల్లాల్లోని తమ వినియోగదారులకు అదనపు సేవా మద్దతును టీవీఎస్ మోటర్ కంపెనీ ప్రకటించింది. ఈ మద్దతులో భాగంగా ప్రాధాన్య మరమ్మతులు, ఐసిఈ, ఎలక్ట్రిక్ వాహనాలకు బీమా రహిత వరద సంబంధిత మరమ్మతుల కోసం ఉచిత లేబర్, సమీపంలోని టీవీఎస్ మోటర్ అధీకృత సేవా కేంద్రానికి వాహనాలను తీసుకు వెళ్లే సౌకర్యం వంటివి డిసెంబర్ 8, 2023 మరియు డిసెంబర్ 18, 2023 మధ్య అందుబాటులో ఉన్నాయి.టివిఎస్ మోటర్ కంపెనీ డైరెక్టర్, సిఇఒ కెఎన్ రాధాకృష్ణన్ మాట్లాడుతూ "మైచాంగ్ తుఫాను తర్వాత ఏమి జరిగిందో అది వినాశకరమైనది. బాధిత కుటుంబాలకు మేము అండగా ఉంటాం. ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో రాజీపడే ముఖ్యమైన విషయాలలో మొబిలిటీ ఒకటిగా వుంది. అందువల్ల వరదల వల్ల ప్రభావితమైన వాహనాల మరమ్మత్తు మరియు నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వడానికి మేము అదనపు ఏర్పాట్లను చేస్తున్నామని అన్నారు.

వికసిత భారత్ సరే గిరిజన వికాశం ఎక్కడ..?

టీడీపీ మాజీ జిల్లా కార్యదర్శి ముక్కలి మహేష్

విశాలాంధ్ర - జీకేవీధి: వికసిత భారత్ సరే గిరిజన వికాశం ఏదని తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి ముక్కలి మహేష్ ప్రశ్నించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా ఏర్పాటు అయిందని ఆదివాసీలు ఎంతో సంబరపడ్డారని, జిల్లాకు నిధులు లేవు, నియామకాలు లేనందున గిరిజనులు తీవ్ర నిరాశకు గురవుతున్నారన్నారు. జీఓ నెంబరు 3 అటకెక్కడంతో గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ఆందోళన చెందుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న పంచాయతీల నిధులు, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు, ఎన్ఆర్ఇజిఎస్ నిధులు, హౌసింగ్ ఇతరతా నిధులు సైతం రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తుందన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా వెనుకబాటు తనంనకు గురవుతుందన్నారు. ఇలా అయితే గిరిజన వికాశం ఎప్పుడని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అల్లూరి జిల్లా అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి గిరిజన ప్రజల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మామిడి బాలయ్య, తగ్గి శారదా, గెమ్మెలి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఓట్ల తొలగింపుపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ శుక్రవారం ఉదయం అమరావతిలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా బి.వి.రామ్... చంద్రబాబునాయుడు తో మాట్లాడుతూ రాష్ట్రంలో భారీగా ఓట్ల తొలగింపు నేపథ్యంలో ఢిల్లీకి వెళ్లిన విషయాన్ని ప్రస్తావించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గరుడ యాప్ ద్వారా 24 లక్షలకు పైగా ఓట్లను తొలగించిన విషయాన్ని కేంద్ర ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేశానన్నారు. ఈ క్రమంలోనే 10 సంవత్సరాల నుంచి బెయిల్ పైన ఉన్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఎన్నికలలో పాల్గొనకుండా నిరోధించాలని కోరినట్టు తెలిపారు. వాస్తవ పరిస్థితులను తెలుసుకునేందుకు రాష్ట్రంలో పర్యటించాల్సిందిగా అభ్యర్థించానన్నారు. ఇదే ఫిర్యాదు కాపీని రాష్ట్రపతి , ప్రధానమంత్రి, హోం శాఖ మంత్రి కార్యాలయాలతో పాటు.. దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో కూడా సమర్పించినట్టు తెలియజేశారు. వీటన్నిటి ఫలితంగా ఎన్నికల సంఘం కూడా స్పందించిందని, ఈనెల 22, 23వ తేదీలలో ఆంధ్రప్రదేశ్లో పర్యటించబోతున్నట్టు తెలియజేసిందన్నారు. ప్రజలు తమ ఓటు హక్కును కోల్పోతే ఫారం 6 ద్వారా మళ్లీ కొత్తగా ఓటు హక్కు పొందే విధంగా కాకుండా.. గతంలో ఉన్న ఓటు హక్కును పునరుద్ధరించాలని అధికారులకు డిమాండ్ చేయాలన్నారు. ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన ఓటు హక్కును తొలగించే అధికారం ఎవరికి లేదన్నారు.

ఘనంగా పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఊరేగింపు



విశాలాంధ్ర - యస్.రాయవరం: మండల కేంద్రం ఎస్.రాయవరంలో శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం గ్రామంలోని స్వామి వారు ఉత్సవ విగ్రహాలు ఊరేగింపుతో కోలాటం కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి స్వామివారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ విశ్వబ్రాహ్మణ సంఘం తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం



విశాలాంధ్ర - కోటవురట్ల: మిచౌంగ్ తుఫాన్ బీభత్సానికి పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ఎమ్మెల్యే గొల్ల బాబురావు అన్నారు. శుక్రవారం ఆయిన మండలంలో చౌడువాడ గ్రామంలో వరద తీవ్రతకు దెబ్బతిన్న పంటలను సర్పంచ్ గోపాలకృష్ణతో వెళ్లి పరిశీలించారు. పొలాల్లో నీటిలో మునిగిపోయిన వరి, మిరప, అరటి ఇతర పంటలను పరిశీలించి నష్ట నివారణ చర్యలు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, మండల అధికారులు పాల్గొన్నారు.

కబ్జాలకు కేరాఫ్ చోడవరం

విశాలాంధ్ర - చోడవరం: భూ కబ్జాలకు కేరాఫ్ అడ్రస్‌గా చోడవరం మారిందని మహిళా, ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. చోడవరం - లక్ష్మీ పురం రోడ్డులో జ్యోతుల వారి గర్వు ముందర గల రెవెన్యూ సర్వే నెంబర్. 30 లో గల ప్రభుత్వ భూమి ఆక్రమణకు



గురైంది. దాన్ని జె.సి.బి. యంత్రం తో కొందరు వ్యక్తులు చదును చేస్తున్నారు. దీనిపై స్థానికులు, ప్రజా సంఘాల వారు వారిని నిలదీస్తే, స్థానిక తహసీల్దార్ మాకు అమ్మేసారని చెబుతున్నారు. కబ్జాలు అధికార పార్టీయే కాదు మేమూ చేయగలమని రెవెన్యూ అధికారులు నిరూపిస్తున్నారు అని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి చోడవరం లో భూ ఖబ్జా లకు చెక్ పెట్ట వలసిందిగా కమ్యూనిస్ట్ ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

ఐ.టి రంగంలో ప్రతి ఒక్కరూ స్కిల్స్‌పై దృష్టిపెట్టాలి



విశాలాంధ్ర -విశాఖ సిటీ: ప్రస్తుత పరిస్థితుల్లో ఐ.టి రంగంలో పనిచేస్తున్న వారంతా స్కిల్స్ పై ద్రుష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ సురేష్ బాత (అడిషినల్ డైరెక్టర్ ఐ.వో.సి ఎస్.టి.పి.ఎల్.) అన్నారు. మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ 24వ వార్షికోత్సవం సందర్భముగా మ్యాట్ (మిలీనియం ఆప్టిట్యూడ్ టెస్ట్-2023) మెరిటోరియస్ స్కాలర్షిప్ పరీక్షలో విజయం సాధించిన వారికీ శుక్రవారం నగదు, ప్రోత్సాహక బహుమతులు ప్రధాన కార్యక్రమం జరిగింది. దీనికి చీఫ్ గెస్ట్‌గా డాక్టర్ సురేష్ బాత హాజరై మాట్లాడారు. గతంలో మాదిరిగా ఐ.టి రంగంలో ఉద్యోగాలు పొందాలంటే చాలా కష్టతరంగా ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితిలో సాంకేతిక శిక్షణ చాలా అవసరమన్నారు. అనంతరం ప్రొఫెసర్ రాజా పి పప్పు, (స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్, గీతం యూనివర్సిటీ) మాట్లాడుతూ కంప్యూటర్ నాలెడ్జి ఉంటే అన్నీ రంగాల్లో రాణించ వచ్చని అయన పేర్కొన్నారు. డాక్టర్ వై. జాహ్నవి (సి.ఎస్.ఈ. డిపార్టుమెంటు హెడ్ కృష్ణ డిగ్రీ కాలేజి) మాట్లాడుతూ ఒకప్పుడు చదువు లేకపోతే నిరక్షరాస్యులు అనేవారని ఇప్పుడు కంప్యూటర్ లిటరసీ లేకపోతే నిరక్షరాస్యులు అంటున్నారని తెలిపారు. దీనిలో భాగంగానే స్కాలర్షిప్ పరీక్షలో విజయం సాధించిన ఐదుగురు విద్యార్థులు నగదు, ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. విజయం సాధించిన విద్యార్థుల వివరాలను మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ సెంట్రల్ మేనేజర్ వి.రవి కుమార్ ప్రకటించారు. వీరిలో మొదటి బహుమతి సి. హెచ్. మనోజ్, (గీతం యూనివర్సిటీ) - రూ.50000/- 2వ బహుమతి జి.వి.వి.ఎస్.ఎస్.మధులత (ఆంధ్ర యూనివర్సిటీ - ల్యాప్ టాప్, 3వ బహుమతిఆర్.అర్జునరావు (శ్రీబాలాజీకాలేజీ)-ట్యాబ్, 4వ బహుమతిఆర్.అమృతకాయ (సితంకాలేజీ)- వాచ్, ఐదవ బహుమతిఎన్.సంతోష్కుమార్ (శ్రీబాలాజీకాలేజీ) -బ్యాగ్ అను అందజేశారు. ఈ కార్యక్రమం మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ సిబ్బందితో పాటు ఆయా కళాశాల విద్యార్థులు హాజరయ్యారు.

నారా లోకేష్ పాదయాత్రే టార్గెట్టా ?

- పంచాయతీ సమావేశంలో ఫ్లెక్సీలు తొలగించాలని తీర్మానం
- పెట్టిన పెట్టుబడులు ఇక పెట్టలేం సర్పంచ్ గారా ఉషశ్రీ

విశాలాంధ్ర - పాయకరావుపేట: టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర టార్గెట్‌గా పట్టణంలోని రోడ్డుకు ఇరువక్కల ఉన్న ఫెక్సీలు తొలగించాలని పంచాయతీలో తీర్మానం చేశారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. పాయకరావుపేట పంచాయతీ పాలకవర్గ సమావేశం శుక్రవారం సర్పంచ్ గారా ఉషశ్రీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముందుగానే అజెండాలో పొందుపరచినట్లుగా పాయకరావుపేటలో రోడ్లకు ఇరువైపులా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఫ్లెక్సీలు తొలగించాలని తీర్మానంలో సభ్యులంతా ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అయితే గత కొన్నేళ్ల నుండి పాయకరావుపేటలో పలు పార్టీలకు చెందిన ఫ్లెక్సీలు భారీగానే వెలుస్తున్నాయి. అంతేగాక ప్లాస్టిక్ ఫ్లెక్సీలు బ్యాన్ చేసి చాలా రోజులు అవుతున్నా ఇప్పటి వరకు అమలు చేయలేదు. అయితే నారా లోకేష్ పాదయాత్ర ఈనెల 6వ తేదీ జరగాల్సి ఉండగా తుపాను కారణంగా ఈనెల 11కు వాయిదా వడింది. పాదయాత్ర విజయవంతంలో భాగంగా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఫెక్సీలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. సుమారు రూ.5లక్షల ఖర్చుతో పాయకరావుపేట గౌతమ్ జంక్షన్ వద్ద నుండి స్మశానం వరకు రోడ్డుకు ఇరుపక్కల ఫెక్సీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అయితే ఇన్నాళ్ల నుండి ఫెక్సీల గురించి పట్టించుకోని పంచాయతీ అధి కారులు, పాలకవర్గం ఫెక్సీలు తొలగించాలని తీర్మానం చేయడం వెనుక నారా లోకేష్ పాదయాత్ర టార్గెట్ చేశారా అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

పెట్టుబడులు పెట్టలేం: సర్పంచ్ గారా ఉషశ్రీ

తాను సర్పంచ్‌గా ఎన్నికైన దగ్గర నుండి విద్యుత్ బల్బులు, పైపులు, డీజిల్ తదితర వాటికి పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టామని అయితే ఇక మీదట పెట్టుబడులు పెట్టేది లేదని సర్పంచ్ గారా ఉషశ్రీ తేల్చి చెప్పారు. బహిరంగ మార్కెట్‌లో తక్కువ ధరకు పైపులు, లైట్లు వస్తుంటే గంగాధర్ అనే కాంట్రాక్టర్ వద్ద తీసుకోవాల్సిన అవసరం ఏమిటని వార్డు సభ్యులు ఎంఎస్ఎన్ మూర్తి, దాసరి శ్రీనివాసరావు ప్రశ్నించారు. తాను ఆర్‌టిఏ ద్వారా పంచాయతీని వివరణ కోరగా సూపర్ మార్కెట్‌లో కొంటున్నామని సమా ధానం ఇచ్చారని తెలిపారు. అయితే సూపర్ మార్కెట్ ధరలకు, పాయక రావుపేటలో ఉన్న షాపుల్లో ఉన్న ధరలకు 50 శాతం తేడా ఉందని అటు వంటప్పుడు కాంట్రాక్టు తీసుకోకుండా గంగాధర్ అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేయాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. టెండర్ ద్వారా మాత్రమే పైపులు, బల్బులు సరఫరా తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై సమాదానంగా సర్పంచ్ పై విధంగా స్పందించారు. పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ పరికరాలు ఆథరైజ్డ్ సూపర్ మార్కెట్‌లో మాత్రమే కొనుగోలు చేయాలని మాత్రమే ఆదేశాలు ఉన్నాయని తెలిపారు. మార్చి తర్వాత టెండర్ ద్వారా పరికరాలు కొనుగోలు చేస్తామని, అప్పటివరకు ఇప్పుడు కొనుగోలు చేస్తున్న చోటనే కొనుగోలు చేద్దామని తెలిపారు. గత ఆరు నెలలుగా జీతాలు లేవని పారిశుద్య కార్మికులు పంచాయతీ సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. వార్డుల్లో సమస్యలను వార్డు సభ్యులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు.

పోస్టుమార్టం విధానంపై స్పందించిన ఎస్.టి కమిషన్

విశాలాంధ్ర - అనంతగిరి: అనంతగిరి మండలం ప్రమాదవశాత్తు జరిగిన మృతదేహాలకు పోస్టుమార్టం నిమిత్తం మండల గిరిజనులు పడు తున్న ఇబ్బందులు రాష్ట్ర ఎస్టీ కమిషన్ స్పందించింది. ఈ సమస్యపై కమిషన్ మెంబర్ కోర్ర రామలక్ష్మి అందించిన వివరాలు ప్రకారం బుధ వారం ప్రవాహంలో కొట్టుకుపోయిన ముగ్గురు మృతదేహాలకు ఇద్దరు లభ్యమైన సంఘటన తెలిసిందే. అయితే వీటికి పోస్టుమార్టం నిమిత్తం విజయనగరం జిల్లా శృంగవరపుకోట సిహెచ్‌సిలో జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మండల గిరిజనులు వినతులు ఇచ్చారు. దీనికి రాష్ట్ర ఎస్.టీ కమిషన్ చైర్మన్ డి వి జి శంకర్రావు స్పందిస్తూ ప్రభుత్వానికి లేఖ రాశారు. అయితే ఈ లేఖకు స్పందించిన ప్రభుత్వం విశాఖపట్నం డి ఐ జి పి కి లేఖను ఫార్వర్డ్ చేయగా వారు స్పందిస్తూ ఎస్టి కమిషన్ ఇచ్చిన లేఖను వరిగణలోకి తీసుకోవాలని విజయనగరం, అనకాపల్లి ఎస్పీలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఉత్తర్వులతో ఇకపై అనంతగిరి మండలంలో జరిగే ప్రమాదాల పోస్టుమార్టం లు శృంగవరపుకోట సి హెచ్ సి లో జరుగుతాయని చైర్మన్ డివిజి శంకర్రావు, ఎస్టీ కమిషన్ మెంబర్ కుర్ర రామలక్ష్మి, ఎంపీపీ శెట్టి నీలవేణి తెలిపారు.

యువతకు సాధికారత కల్పించడమే లక్ష్యం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: యువతకు సాధికారత కల్పించడమే లక్ష్యమని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పయనీర్స్ యూనిక్ ఇండస్ట్రీ - అకాడెమియా అలయన్స్‌తో ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టి ట్యూట్‌లను అప్‌గ్రేడ్ చేసేందుకు రూ.100 కోట్లతో ప్రణాళికలు ఉన్నాయ న్నారు. ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్-ఎస్డీసీ) నైపుణ్యాభివృద్ధి, శిక్షణా సంస్థలను పునర్నిర్వచించటానికి సిద్ధమవుతోం దన్నారు. అధిక నాణ్యత, నైపుణ్యం కలిగిన శ్రామికశక్తిని రూపొందించడంలో ఏపీఎస్ఎస్డీసీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

కియా మోటార్స్, ఎల్ అండ్ టీ, జేఎస్‌డబ్ల్యు, శామసాంగ్, అల్ట్రాటెక్, షిండియర్ ఎలక్ట్రిక్, హ్యుండయ్ స్టీల్, జాన్సన్ లిఫ్ట్ అండ్ ఎస్కలేటర్స్ వంటి ప్రధాన పరిశ్ర మలతో అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేయడం కూడా ఈ ప్రాజెక్ట్‌లో ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఉపాధి, శిక్షణా డైరెక్టర్ బి.నవ్య మాట్లాడుతూ నైపుణ్యాల అభివృద్ధికి మార్గదర్శకత్వం వహించడంలో చరిత్రతో, ఆధునీకీకరణలో పెట్టుబడి అనేది శ్రామికశక్తిని శక్తివంతం చేయడంలో మా అంకితభావాన్ని ప్రతిధ్వనిస్తుందని తెలిపారు.

ఉద్యోగుల సహకారంతోనే అభివృద్ధి

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుభద్ర

విశాలాంధ్ర - అనంతగిరి: భారీ వర్షాలకు అనంతగిరి మండలంలో గోస్తనీ నది తీరంలో ముగ్గురు గల్లంతైన సంఘటన తెలుసుకున్న ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్మన్ సుభద్ర బాధితులను పరామర్శించారు. శుక్రవారం మండలంలో గోస్తని నది తీరాన పర్యటించి గల్లంతైన కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం సీతపాడు గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అయితే ఒకే కుటుంబంలో వారు ముగ్గురు ఒకేసారి గల్లంతవ్వడం బాధాకరం విషయమని సుభద్ర ఆవేదన వ్యక్తం చేశారు. భీం పోల్ లువ్వా గ్రామ సమీపంలో ఉన్న బ్రిడ్జి ఎత్తుతక్కువవడం వల్ల ఇక్కడ అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అందువల్ల ఎత్తైన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని అన్నారు. అనంతరం కాశీపట్నం సచివాలయంలో మండల స్థాయి అధికారులతో ముఖాముఖి ఏర్పాటు చేశారు. మంచినీటి సమస్య ఉందని దీనిని తక్షణం పరిష్కరించాలని ఉన్నతాధికారులను కోరారు. మండల జిల్లా పరిషత్ సభ్యులు గంగరాజు డిమాండ్ మేరకు మృతి చెందిన వారికి పది లక్షలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని అలాగే అంగనవాడి లో జాబు నోటిఫికేషన్ లేకుండా ఒక కుటుంబానికి చెందిన వారికి కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు శెట్టి నీలవేణి, కాశిపట్నం ఎంపీటీసీ సన్యాసిరావు, గుమ్మకోట సర్పంచ్ పాగి అప్పారావు, భీమ్ పోల్ ఎంపిటిసి అశోక్, అనంతగిరి మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ మదీనా, కాశీపట్నం సచివాలయ కార్యదర్శి వరలక్ష్మి, వీఆర్వో మానవతి పాల్గొన్నారు.

పంట పొలాల పరిశీలన



విశాలాంధ్ర - యస్. రాయవరం: తుఫానుకు నీటి మునిగిన పంట పొలాలను పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు పరిశీలించారు. ధర్మవరం గ్రామంలో శుక్రవారం పంట పొలాల వద్దకు వెళ్లి వరి పంటను పరిశీలించి రైతులతో మాట్లాడారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుండి సహాయం అందుతుందని అన్నారు. ఇదే సమయంలో సిపిఎం నాయకులు అప్పలరాజు ఎమ్మెల్యే దృష్టికి వరి పంట నష్టంపై తీసుకెళ్లడం జరిగింది. తక్షణము నష్టంపై అంచనాలు తయారు చేయించి రైతులను ఆదుకోవాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి సౌజన్య, జిల్లా మత్స్యకార సహకార సంఘం చైర్మన్ మాత గురునాథరావు, వైసిపి నాయకులు ఉద్దండం సూర్యనారా యణ, వైబోయిన సత్యనారాయణ, కర్రి శ్రీను, పినపాత్రుని గణేష్ తదితరులు పాల్గొన్నారు.

31 మూగజీవాలు మృత్యువాత

విశాలాంధ్ర - అనంతగిరి: మండలంలోని ఏకధాటిగా మూడు రోజులు కురిసిన మిచౌంగ్ తుపాన్ ప్రభావ కారణంగా మండలంలోని ఉన్న 24 పంచాయతీ పరిధిలో 11 పంచాయతీలలో 31 మూగజీవులు మృత్యావాతకు గురైనట్లు కాశీపట్నం, అనంతగిరి, పశువైద్య శాఖల వైద్య అధికారులు సాగరి, గణేశ్వరరావు, సందీప్‌లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ 11 పంచాయతీ పరిధిలో 18 రైతులకు చెందిన 31 పశువులు, మేక, గొర్రెలు, మృతి చెందాయని అయితే ప్రభుత్వం ఒక ఇంటికి గుర్తించిన ఒక్కొక్క దాని ఖరీదు ఆవు రూ 37,500, ఎద్దు 32 వేల రూపాయలు దూడ 20,000, మేకలు గొర్రెలు 4000 కోళ్లకు వంద రూపాయలు చొప్పున ప్రభుత్వం నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లిస్తుందన్నారు.

టీడీపీకే ప్రజల మద్దతు

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: విలీన మండలాల్లో తెలుగుదేశం పార్టీకే ప్రజల మద్దతు అని టిడిపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి పేర్కొన్నారు. మండలంలోని మారుమూల గుల్లేటివాడ గ్రామంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాసరావు, జెడ్పీటీసీ వాళ్ల రంగారెడ్డి, మాజీ జెడ్పీటీసీ ముత్యాల రామారావు ఆధ్వర్యంలో 30 కుటుంబాలు నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి సమక్షంలో వైసిపి నుండి టిడిపిలోకి శుక్రవారం చేరారు. వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బురక కన్నారావు, యూనిట్ ఇంఛార్జి బీరక సూర్య ప్రకాష్, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి చవలం రాజేంద్రప్రసాద్, ట్రెజరీ పెందుర్తి సుదర్శన్‌రావు, తెలుగు మహిళ అధ్యక్షురాలు అకోజు భాగ్యలక్ష్మి, ఐటిడిపి కన్వీనర్ ముత్యాల సిద్ధు, నియోజక వర్గం ఎస్సీ సెల్ కార్యదర్శి అచ్చిరాజు, సీనియర్ నాయకులు పాయం రామారావు, మీడియం వీరయ్య, బూత్ కన్వీనర్ రంగాచారి, బూత్ కన్వీనర్ తెల్లం అప్పారావు, బోధిబోయిన సురేష్ పాల్గొన్నారు.

కందిరీగల దాడిలో ముగ్గురు అస్వస్థత

విశాలాంధ్ర - హుకుంపేట: కందిరీగ దాడిలో ముగ్గురు అస్వస్థతకు గురై న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. దీనిని సంబందించిన వివరా లు ఇలా ఉన్నాయి. మండలంలో కొట్నాపల్లి గ్రామానికి చెందిన జన్ని పద్మా, జన్ని అంజలీ, రమేష్‌లు కర్రల కోసం మరేల కొండపైకి శుక్ర వారం ఉదయం 10 గంటల సమ యంలో వెళ్లారు. అక్కడ కందిరీగలు దాడి చేయటంతో

తీవ్ర గాయపడి గ్రామానికి చేరటంతో వెంటనే కుటుం బ సభ్యులు హుకుంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రధమచికిత్స అనంతరం మేరుగైన వైద్యం కోసం పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. కందిరీగల దాడిలో జన్ని పద్మా తీవ్ర అస్వస్థతకు గురైయిందని వైద్య సిబ్బంది తెలిపారు.

రామా టాకీస్ మసీదులో పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర - విశాఖ: పాలస్తీనా స్వేచ్ఛ కోసం గళమెత్తుదాం పుస్తకాన్ని రామా టాకీస్ మసీదులో అధ్యక్షుడు మహమ్మద్ అహ్మదుల్లా ఖాన్, కార్యదర్శి సయ్యద్ మహమ్మద్, సంయుక్త కార్యదర్శి మహమ్మద్ ఇబ్రహీం దేవరకొండ మార్కండేయులు తదితరులు ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని పలువురు ప్రముఖుల వ్యాసాలతో ఆచార్య బుడ్డిగ జమిందార్ సంకలనం చేశారు. విశాలాంధ్ర ప్రచురణాలయం ఈ పుస్తకాన్ని ప్రచురించింది.

మార్గశిర మాసోత్సవాల్లో బాలల హక్కులకు ప్రాధాన్యతనివ్వండి

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఈ నెల 13 నుండి శ్రీ కనక మహాలక్ష్మీ అమ్మవారి ఆలయంలో నిర్వహించనున్న మార్గశిర మాసోత్సవాల్లో భాగంగా లక్షలాది మంది పెద్దలు,వేల సంఖ్యలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల భక్తులు హాజరౌతున్నందున బాలల హక్కులు,వారి పరిరక్షణలో భాగంగా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు,కమిషన్ సభ్యులు గొండు సీతారాం లు ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ నేతృత్వాన ఆలయ ఉన్నతాధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో వీరు బాలలకు సంభందిత పలు అంశాలపై చర్చించారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయ కార్య నిర్వహణ అధికారి కె.శిరీష, దేవాదాయ శాఖాధికారుల నుండి సమాచారం రాబట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ నెల రోజులు నిర్విరామంగా నిర్వహించే మార్గ శిర మాసోత్సవాల్లో బాలల హక్కులు వారి సంక్షేమానికి సంభందిత అన్ని ఏర్పాట్లు చేయాల్సిందేనని అన్నారు. క్యూ లైన్లు, బాలింతలు, దివ్యాంగ, చంటి బిడ్డలతో హాజరయ్యే భక్తులకు దర్శనం కల్పించడంలో ప్రాధాన్యతనివ్వాలని సూచించారు.

ఈ సమీక్ష సమావేశంలో జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మెన్ రాధ,జిల్లా కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎస్.మోహనలక్ష్మి,డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ బి.ఉమావతి,సి.డి.పి.ఓ జి.శ్రీలత, మండల విద్యా శాఖాధికారులు బి.పైడవు నాయుడు, బి.పుష్పరాగం, జిల్లా బాలల సంరక్షణ అధికారి బి.హెచ్.లక్ష్మి, పి.ఓ.ఐ.సి.ఎం.రమేష్, వివిధ వార్డుల మహిళా సంరక్షణ కార్యదర్శులు, ఐ.సి.పి.యు.ప్రతినిధి ఎ.ఆనంద్, చైల్డ్ లైన్ ప్రతినిధి ఎ.ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

ప్రమాదాల నివారణ సమన్వయ కమిటీ సమావేశంలో జేసీ కె.ఎస్. విశ్వనాథన్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : పరిశ్రమలు, ఫ్యాక్టరీల్లో ప్రమాదాల నివారణకు ముందస్తు ప్రణాళికాయుత చర్యలు చేపట్టాలని, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ పేర్కొన్నారు. ఆయా కంపెనీల పరిధిలో ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ మాక్ డ్రిల్స్ తప్పకుండా నిర్వహించాలని వివిధ కంపెనీల ప్రతినిధులు, సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన పరిశ్రమల్లో ప్రమాదాల నివారణ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన పలు అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. సేఫ్టీ కమిటీలను నియమించుకోవాలన్నారు. అత్యవసర సమయంలో తక్షణమే స్పందించే విధంగా ఎమర్జెన్సీ రెస్పాన్స్ బృందాలను అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. ఆయా కంపెనీల్లో చేపడుతున్న భద్రతా చర్యలకు, మాక్ డ్రిల్స్ కి సంబంధించిన నివేదికలు సమర్పించాలన్నారు. క్రమం తప్పకుండా సేఫ్టీ ఆడిట్లు నిర్వహించాలని, కంపెనీలు భద్రతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. లీకేజీలు లేకుండా చూసుకోవాలని, ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్న చోట్ల పటిష్ట చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రమాదాల జరిగినప్పుడు అప్రమత్తం చేసే విధంగా సెన్సర్లు ఏర్పాటు చేయాలని, ఆటోమేటిక్ మెకానిజం అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కార్మికులు, సమీప గ్రామాల ప్రజలకు అవగాహన కల్పిస్తూ తరచూ ప్రమాదాల నివారణపై మాక్ డ్రిల్స్ నిర్వహించాలని చెప్పారు. జిల్లా, డివిజన్ స్థాయి కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వైద్య బృందాలను నిత్యం అందుబాటులో ఉంచుకోవాలని, సమీప ఆసుపత్రితో అనుసంధానమై ఉండాలని జాయింట్ కలెక్టర్ చెప్పారు. సేఫ్టీ బృందాలు తరచూ కంపెనీలను సందర్శించాలని, అక్కడ పరిస్థితులపై నివేదికలు సమర్పించాలని సూచించారు. భవిష్యత్ కార్యాచరణ రూపొందించాలని చెప్పారు.

21న రాష్ట్ర స్థాయి మాక్ డ్రిల్స్

ఈ నెల 21న రాష్ట్ర స్థాయిలో వివిధ కంపెనీల పరిధిలో నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీలో మాక్ డ్రిల్స్ నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లాలోని కంపెనీలు భాగస్వామ్యం కావాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. జిల్లాలో గుర్తించిన ఆంధ్రా పెట్రో కెమికల్, కేంటెక్ కంపెనీల పరిధిలో జిల్లా స్థాయి మాక్ డ్రిల్స్ జరుగుతాయని జిల్లాలోని అన్ని కంపెనీలు ఆయా ప్రతినిధులను పంపించాలన్నారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయం వహిస్తూ ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో ఆర్డీవోలు హుస్సేన్ సాహెబ్, భాస్కర్ రెడ్డి, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ వి. సురేష్, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మిచాంగ్ తుఫాన్ బాధిత రైతులకు తక్షణ సహాయం అందించాలి

ఐటీడీఏ పీఓకు వినతిపత్రం

విశాలాంధ్ర - చింతూరు : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణిని ప్రభావంతో ఏర్పడిన మిచాంగ్ తుఫాన్ కారణంగా రాష్ట్రానికి ఏజెన్సీ ప్రాంత రైతాంగానికి తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం తక్షణసాయంగా పదివేల రూపాయల నగదు అందించాలని సిపిఎం పార్టీ బృందం చింతూరు ఐటీడీఏ పీవో కావూరి చైతన్య కు వినతి పత్రం అందించడం జరిగినది. శుక్రవారం నాడు సిపిఎం పార్టీ బృందం చింతూరు ఐటీడీఏ కార్యాలయం వద్ద ప్రాజెక్ట్ అధికారి చైతన్య కు తుఫాను వల్ల నష్టపోయిన రైతాంగాని ప్రభుత్వం ఆదుకోవాలని ఏజెన్సీ ప్రాంతంలో మిర్చి, ప్రత్తి,పొగాకు, మినుము, వరి ,నువ్వుల పంటలు రైతాంగం సాగు చేశారని తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు రైతాంగానికి సామాన్య ప్రజానీకానికి తీవ్ర నష్టం జరిగిందని ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రైతాంగానికి తక్షణ సహాయంగా పదివేల రూపాయలు 10000 , అందించాలని ఈ సందర్భంగా కోరారు, ఏజెన్సీ ప్రాంతంలో సాగు చేస్తున్న పంటలను గ్రామ సచివాలయం పరిధిలో అగ్రికల్చర్ విభాగం వాలంటీర్ల ద్వారా ప్రతి కుటుంబానికి చెందిన పంటలను సర్వేలు నిర్వహించి పంట నష్టం అంచనా వేయాలని, గ్రామ సచివాలయ పరిధిలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు మద్దతు ధర ద్వారా కొనుగోలు చేపట్టాలని రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరడం జరిగినది .ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సిసం సురేష్, నాయకులు ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, మొట్టం రాజయ్య, తుమ్మల ఎంపీటీసీ వేకా, రాజ్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగినది.

మృతుల కుటుంబాలకు రూ.20 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగిరాజరావు

విశాలాంధ్ర - అనంతగిరి : అల్లూరి జిల్లా అనంతగిరి మండలంలో గత మూడు రోజులుగా విపరీతంగా కురుస్తున్న వర్షాల వలన కాశీ పట్నం గోస్తనీ నదిలో ప్రమాదంపై బిజెపి జిల్లా ప్రెసిడెంట్ పాంగిరాజు రావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయా కుటుంబాలకు వెళ్లి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతులకు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో ఉధృతంగా ప్రవహిస్తున్న నదిలో ప్రమాదవశాత్తు మరణించిన సీతపాడు గ్రామస్తులు గెమ్మెల కుమార్, గెమ్మెల లక్ష్మి (అంగన్వాడి కార్యకర్త), మిరియాల కమల మరణించడం అత్యంత బాధాకరం అన్నారు. మృతి చెందిన వ్యక్తుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. తక్షణమే సహాయం చేయ్యాలన్నారు. ప్రతీ కుటుంబానికి రూ.20లక్షలు ఎక్స్గ్రేషియా ఇచ్చి అంగన్వాడీ కార్యకర్త కుటుంబానికి ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అరకు నియోజకవర్గం కో కన్వీనర్ శెట్టి రాజు, కన్వీనర్ ధర్మరాజు, జిల్లా విస్తారక్ పవన్, అరుకు మండల ప్రధాన కార్యదర్శి బలరం, హుకుంపేట మండల ప్రధాన కార్యదర్శి జన్ని సత్తిబాబు, కార్యకర్తలు దేవా, రమణ, అప్పన్న, పరశురాం ,సద్దు పాల్గొన్నారు.

ఏకాదశి పురస్కరించుకొని సామూహిక సత్యన్నారాయణ వ్రతాలు

విశాలాంధ్ర - పెందుర్తి : కార్తీక బహుళ ఏకాదశి సందర్భంగా ప్రఖ్యాత ఆధ్యాత్మిక కేంద్రం పెందుర్తి వేంకటాద్రిపై స్వామి వారికి పంచామృత అభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు మోర్తా రామానుజాచార్యులు అద్వర్యంలో అర్చక స్వాములు స్వామి వారి సన్నిధిలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు జరిపించారు. సుమారు 5000 మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. పెందుర్తి కార్పొరేటర్ వీలా శ్రీను తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఆలయ ఈఓ నీలిమ ఆద్వర్యంలో భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు.

ముచ్చర్లలో గడపగడపకు జగనన్న ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న అవంతి

విశాలాంధ్ర - అనందపురం : సంక్షేమ ఫలాలు పేద ప్రజలందరికీ అందించే విధంగా, నూతన వరవడితో అభిరులందరికీ సమన్యాయం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మండలంలో ముచ్చర్ల పంచాయతీ పరిధిలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా భీమిలి శాసనసభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు పాల్గొని లబ్ధిదారులకు పథకాల గురించి వివరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అదపాలవరాజు, పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం,వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, వైస్ ఎంపీపి పాండ్రంకి శ్రీను, సర్పంచ్ శినగం యర్రయ్య, రౌతు శ్రీను, కొన శ్రీను,కోన అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి భూములు ఇచ్చిన రైతులు... పరిహారం కోసం ఎదురుచూపులు

విశాలాంధ్ర - అనందపురం : ఏపీఐఐసీకి భూము లను అప్పగించిన రైతులకు ఇప్పటి వరకు నష్టపరిహారం అంద లేదని పడికాగాపులు కాస్తు న్నారు ఆనందపురం మండలంలో కనమాం పంచాయతీకి చెందిన, అరిగి సత్యం, ఎర్ర దేవుడు, పినిశెట్టి వెంకీ నాయుడు, గొలగాని నూకరాజు, గనిసెట్టి అప్పలసూరి, సియ్యాద్రి సత్యం, ఇంకా సుమారు 60 మంది రైతులు పరిహారం కోసం ఎదురు చూస్తున్నారు. వివరాల్లో కెళ్తే కణమా గ్రామంలో సర్వేనెంబర్ 50 లో 157.77 ఎకరాల విస్తీర్ణం భూమిని రైతులు దగ్గర నుండి ప్రభుత్వం తీసుకొని ఇందులో కొంతమందికి రైతులకు పరి హారం చెల్లించి ఇంకా 60 మంది రైతులకు 15 కోట్లు వరకు సుమారు నష్టపరిహారం ఇవ్వకుండా కాలం గడుపుతుందని స్థానిక రైతులు వాపోతున్నారు కొంతమందికి ఇచ్చి కొంతమందికి ఇవ్వక పోవడం ఏంటని అను మానంతో పూర్తి అసహంతో ఉన్న రైతులు తమ పరిహారం అందితే గాని భూములలో ఏ అధికారిని కూడా అడుగు పెట్టనీ యమని తెలిపారు. అనేక మార్లు విశాఖ కలెక్టర్ కార్యాల యంలో స్పందన లో ఫిర్యాదు చేసినప్పటికీ కూడా ప్రభుత్వం తరపు నుంచి ఎటు వంటి సమాధానం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతుల సమస్య సంబంధిత అధికారులు వద్ద ప్రస్తావించగా ఇంకా రావాల్సిన నిధులు రావడం లేదని ముఖం సాటేస్తున్నాను. గత సెప్టెంబర్ నెలలో మాజీ టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, భీమిలి శాసనసభ్యులు అవంతి చేతుల మీదగా చెక్కుల పంపిణీ చేసి సుమారుగా మూడు నెలల పైగా కాలం గడుస్తున్న మార్పు రాలేదని, అలాగే ఇక్కడ ఎంఎస్ఎం ఈ పార్క్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చెప్పడంతో పరిహారం అసలు అందుతుందో లేదో అగమ్య గోచరంగా ఉందని, పరిహారం ఇవ్వకుండా లేఔట్ వేస్తే ఊరుకునేది లేదని రైతులకు పరిహారం అందజేసిన తర్వాతే పనులు ప్రారంభించాలని లేని యెడల భూములు వద్ద ధర్నా చేస్తామని గ్రామస్తులు హెచ్చరికలు చేశారు.



వీరాంజనేయ స్వామి విగ్రహం ప్రతిష్ట

విశాలాంధ్ర - గొలుగొండ : మండలంలో పుత్తడి గైరంపేట ముఖ ద్వారమైన బ్రిడ్జి సమీపంలో శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట శుక్రవారం ఘనంగా వీరాంజనేయ కమిటీ సభ్యులు ప్రతిష్ట చేశారు అనంతరం స్వామివారి దర్శనానికి విచ్చేసిన సమీప గ్రామాలైన దెబ్బల పాలెం పాకలపాడు వెంకట్రాంపురం గ్రామాలు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం అన్న సమారాధన కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహించారు భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందించారు

తుఫాన్‌కు దెబ్బతిన్న వరి పొలాల పరిశీలన

విశాలాంధ్ర - చీడికాడ : మండలంలోని చినగొగాడ వింటీపాలెం చీడికాడ తునివలస గ్రామాలలో మిచంగ్ కారణంగా దెబ్బతిన్న వరి పొలాలను వ్యవ సాయ శాఖ ఏవో ఏ కృష్ణవేణి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో సుమారు 142 హెక్టార్ల వరి పంట నేలకు ఒరిగిందన్నారు 78 హెక్టార్లు పంట నీట మునిగిందన్నారు ఈ నివేదకను ఉన్నతాధికారులకు పంపించామన్నారు ప్రభుత్వ ఆదేశాలు వచ్చిన వెంటనే పూర్తి స్థాయిలో రైతు వారిగా అంచనా వేస్తామన్నారు పంట దెబ్బతిని రైతులు గ్రామ వ్యవసాయ ఉద్యాన సహాయకులకు వివరాలు అందించాలని కోరారు.

నెట్ క్యాప్ చైర్మన్ కేకే.రాజుకు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన బెహరా

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ నార్త్ నియోజకవర్గం సమన్వ యకర్త మరియు నెట్ క్యాప్ చైర్మన్ కేకే రాజు పుట్టినరోజు సంద ర్భంగా జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. అయన మరిన్ని పదవులు చేపట్టాలని బెహరా అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతలను ఆదుకుంటాం

విశాలాంధ్ర - చీడికాడ : మండలంలోని ఖండి వరం గ్రామంలో శ్రీకాకుళం నైరా కాలేజీ కి చెందిన బిఎస్సి అగ్రికల్చరల్ ఫైనల్ ఇయర్ చదువు తున్న విద్యార్థినులు షైక్ రిజ్వానా ఎన్ లలిత వై పుష్పసాయి జి కావ్య జె దీపికారాణి లు శుక్రవారం రావేప్ ఎక్స్పీరియన్స్ ప్రోగ్రాం కార్యక్రమం నిర్వహించారు మిచంగ్ తుఫాను కారణంగా నీట మునిగిన వరి పొలాలను పరిశీలించారు వారు నీట మునిగిన పంటకు ఉప్పు కలిపిన ద్రావకాన్ని పిచికారీ చేయడంపై రైతులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొలంలో ఇలా పిచికారీ చేయడం గింజ రంగు మారకుండా ఉంటాదన్నారు పొలంలో నీరు తక్కువగా ఉండేలా చూసుకోవాలని రైతులకు పలు సూచనలు ఇచ్చారు.

లక్ష్యం నిర్ణయించుకొని విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకోవడం సాధ్యం

ఎంపీపీ అనూష దేవి, జడ్పిటిసి బాలయ్య, సర్పంచ్ పుష్పలత

విశాలాంధ్ర - చింతపల్లి : విద్యార్థులు విద్యతోపాటు సత్ప్రవర్తన, క్రమశిక్షణ, కలిగి ఉండి విద్యనభ్యసిస్తే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడం సులభమని ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, సర్పంచ్ దురియా పుష్పలత లు అన్నారు. స్థానిక ఏపీ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ రామేశ్వరం ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాలలో పిక్నిక్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, సర్పంచ్ దురియా పుష్పలత లు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ లక్ష్యాన్ని నిర్దేశించుకుని విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించడం కష్టమేమీ కాదన్నారు. ఈ కళాశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఎంతోమంది వివిధ ఉన్నత స్థాయిలలో ఉన్నారన్నారు. అటువంటి వారిని ఆదర్శంగా తీసుకుని ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని చేరుకునేందుకు క్రమశిక్షణతో కూడిన సత్ప్రవర్తనతో విద్యను అభ్యసించాలని, ఇందులో భాగంగా అధ్యాపకుల సూచనలు సలహాలు ప్రతి విద్యార్థికి ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, కళాశాల సిబ్బంది పాత్రికేయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తుఫాను నష్టం నుండి ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుంది

ఎంపీపీ అనూష దేవి, జడ్పిటిసి బాలయ్య.

విశాలాంధ్ర - చింతపల్లి : అల్లూరి సీతారామరాజు జిల్లా : మిగ్ జామ్ తుఫాను ప్రభా వంతో జరిగిన నష్టం నుండి ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. వ్యవసాయ మండలం నూతన అధ్యక్షుడు వంతల రాజారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి బి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు మాట్లాడుతూ మిగ్ జామ్ తుఫాను ప్రభావంతో మన్య ప్రాంతంలో ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు నష్టపోయిన ప్రతి రైతును తమ (వైకాపా) ప్రభుత్వం ఆదు కుంటుందన్నారు. అదే క్రమంలో తుఫాన్ అనంతర చర్యల గురించి, భూసార పరీక్షలు, రాగులు, కాఫీ కొనుగోలు, రబీ పంట నమోదు, వ్యవసాయ యాంత్రీకరణ, పశు బీమా, శీతల గిడ్డంగులు మొదలగు అంశాలపై చర్చించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ సలహా మండలి నూతన అధ్యక్షునిగా నియమితులైన రాజారావును ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.ఆశాజ్యోతి, ఉద్యాన, పశుసంవర్ధక డాక్టర్ కె.బాలకర్ణ, డి.దమయంతి, వ్యవసాయ సలహా మండలి సభ్యులు జి.మోహన్, ఎస్.శ్రీరాములు, వి.శ్రీనివాస్, వి.మంజు, కెజె.కృష్ణ, విబెన్ని బాబు, కే.అర్జున్, కే.కరుణానిధి హాజరయ్యారు.

ముంపు ప్రాంతాల్లో ఎకరా వరికి రూ.30000 నష్ట పరిహారం ఇవ్వాలి

విశాలాంధ్ర - మాకవరపాలెం : వరి పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 30000 నష్టపరిహారం ఇవ్వాలని శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామనాయుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు అయ్యన్నపాత్రుడు సూచనల మేరకు మిచాంగ్ తుఫాన్ ముంపు ప్రాంతాల్లో మండల టీడీపీ నాయకులు వర్షాలు కారణంగా ములిగిపోయిన పంటను పరిశీలించి నష్టపోయిన రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా అల్లు నాయుడు మాట్లాడుతూ మాకవరపాలెం మండలం జి కోడూరు నగరం మాకవరపాలెం ప్రాంతాల్లో ముంపుకు గురైన వరి పొలాలు పరిశీలించామని ధాన్యం వర్షపు నీరుతో తడిస్తే మొలకలు వస్తాయని రైతులు ఆందోళన చెందుతున్నారు అన్నారు. తుఫాన్ కారణంగా వరిపంట తో పాటు అరటి తోటలు మామిడి జీడితోటలకు కూడా నష్టపోయిన పంటలకు నష్ట పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రుత్తల శేషు కుమార్ మండల టిడిపి ఉపాధ్యక్షులు చిరంజీవి టిడిపి సీనియర్ నాయ కులు జోగు పాత్రుడు దుంగలవానిపాలెం సర్పంచ్ వెంకటరమణ మాకవరపాలెం ఉపసర్పంచ్ లాలం రాము టిడిపి నాయకులు శీరంరెడ్డి రమణ, సిద్ధ బత్తుల రమణ శంకరగిరి, రమణ. పాల్గొన్నారు.

నేటితో ఓటర్ జాబితా పరిశీలన ప్రక్రియ ముగుస్తుంది

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు నందవరపు సోములు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్స్ పరిశీలన కార్యక్రమంలో నిమగ్న మయ్యారు. నేటితో ఓటర్ జాబితా పరిశీలన ప్రక్రియ ముగు స్తున్న కారణంగా యుద్ధ ప్రాతి పదిక బూత్ కన్వీనర్స్ పరిశీలన జరుగుతోంది. విశాఖ పశ్చిమ నియోజకవర్గ 92 వార్డు, వెంకటాపురం ,పద్మనాభ నగర్, జనతా కాలనీ, నందమూరి నగర్, కంపరపాలం కాలనీ, ఎస్సీబీసీ కాలనీ, పైడిమాంబ కాలనీ లకు చెందిన తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్లు సమావేశంలో తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు నందవరపు సోములు మాట్లాడుతూ "అర్హులైన ఓటర్లందరినీ గుర్తించి ఓటర్ జాబితాలో చేర్పించండి, దొంగ ఓట్లను తొలగించుటలో ప్రతి కార్యకర్త కృషి చేయాలని ముఖ్యంగా బూత్ కన్వీనర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, చేర్పులు మార్పులకు, అడ్రస్ మార్పులకు ఫారం నెంబర్ 7-8, లబ్ధిదారులచే దరఖాస్తులు అధికారులకు అందజేయుటలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. అలాగే కొత్త వాటర్లను చేర్పించుటలో చొరవ తీసుకోవాలని వారికి ఫారం నెంబర్ సిక్స్ ద్వారా నమోదు చేయుటలో సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 89 వ వార్డు టిడిపి అధ్యక్షులు బొడ్డేటి విజయకుమార్, యూనిట్ ఇన్చార్జులు కంపర ఆనంద్, సాలాపు పైడిరాజు బూత్ కన్వీనర్లు చింతాడ పద్మావతి, నూనెల రామారావు, గొల్లవిల్లి వెంకట్రావు, ఉరుకూటి సురేష్, బుదిరెడ్ల అప్పలరాజు సీరపు సుగుణ, కొండవలస ధనలక్ష్మి. మొదలగువారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తుఫాన్ వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - చోడవరం (అనకాపల్లి జిల్లా) : ఈ-క్రాప్, భూహక్కు నిబంధనలకు అతీతంగా ముంపునకు గురైన అన్ని పంటలకు నష్టపరిహారం చెల్లించాలని ఏ.పి.రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కోన మోహనరావు డిమాండ్ చేస్తున్నారు. మిచౌంగ్ తుఫాన్ వలన ముంపునకు గురైన చోడవరం మండలంలోని రేవళ్ళు, అన్నవరం గ్రామాల రైతుల వరి పొలాలను శుక్రవారం వారు పరిశీలించారు. తుఫాన్ వలన పంట చేతికి వచ్చే సమయానికి ముంపుకు గురై అనకాపల్లి జిల్లాలోనే 30 వేల ఎకరాల్లో వరి పంటను రైతాంగం నష్టపోయారని, చెరుకు, కూరగాయలు, పత్తి, మినుములు, పెసర, కూరగాయల పంటలు కూడా తీవ్రంగా దెబ్బ తిన్నాయిన్నారు. తక్షణమే ఈ క్రాప్, 1బి, భూమి హక్కుల నిబంధనలతో సంబంధం లేకుండా నష్టపోయిన ప్రతీ రైతు పంట నష్టాన్ని నమోదు చేయాలని, శిస్తు, భాగం, తనఖాలకు పండిస్తున్న కౌలు రైతుల పంటలను కూడా నమోదు చేయాలన్నారు. తడిచిన, రంగు మారిన ధాన్యాన్ని కనీస మద్దతు ధర (ఎం.ఎస్.పి) కొనుగోలు చేయాలని, 3)ఆహార పంటలకు ఎకరానికి 35,000రూ,లు, వాణిజ్య పంటలకు 50,000రూ,లు నష్టపరిహారం అందించి, రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 4)అలాగే కరువు(అనావృష్టి), తుఫాన్ (అతివృష్టి)లతో రెండు విధాలుగా నష్టపోయిన 'అనకాపల్లి జిల్లా'ను 'కరువు జిల్లా'గా ప్రకటించి, ఉపాధిని కోల్పోయిన రైతులను, వ్యవసాయ కూలీలను ఆదుకునేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) జిల్లా సహాయ కార్యదర్శి కిళ్ళి దేముడు, కార్మిక సంఘం నాయకులు అయితిరెడ్డి అప్పలనాయుడు,రేవళ్ళు గ్రామం సంఘం సభ్యులు లెక్కల వెంకటరమణ, వేచలపు ముత్యాల నాయుడు, వేచలపు అప్పలనాయుడు తదితరులు ఉన్నారు.

కల్లేరు నుండి మదుగురు వరకు బీటీ రోడ్ నిర్మించాలి గ్రామస్తులు ఆందోళన

విశాలాంధ్ర - చింతూరు : కల్లేరు పంచాయతీ పరిధిలో మధుగూరు గ్రామానికి బీటీ రోడ్ నిర్మాణం చేపట్టాలని ప్రధాన రహదారి మొత్తం మెటల్ రాళ్లతో అస్త వ్యస్తంగా ఉంది అన్ని సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కారం సుబ్బారావు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానంగా మా గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని అలానే స్థానిక సమస్యలన్నీ కూడా పరిష్కారం చేయాలని గ్రామస్తులతో కలిసి రోడ్డు మీదే ఆందోళనకి దిగారు. రోడ్డు బాగాలేక ఆసుపత్రికి వెళ్లాలన్నా కూడా నానా అవస్థలు పడుతూ చింతూరు హాస్పిటల్ కి చేరుకోవాల్సి వస్తుంది అన్ని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి మా గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి అలానే స్థానిక సమస్యలు కూడా పరిష్కారం చేయాలనిఅన్నారు. ఆందోళన వ్యక్తం చేసిన కార్యక్రమంలో గ్రామస్తులు. వండా నారాయణ. సీతారామయ్య. గంగరాజు. చందరావు. మనోజ్. కన్నారావు. బాబురావు. తదితరులు పాల్గొన్నారు

గ్రామీణ మహిళా పోలీసులకు అవగాహన

విశాలాంధ్ర - జిమాదుగుల : గ్రామీణ మహిళా పోలీసులకు స్థానిక సీఐ రమేష్ మాట్లాడుతూ. వారికి పలు సూచనలు చేశారు గిరిజన ప్రతి మహిళకు అనుసంధానంగా గ్రామీణ మహిళ పోలీసులు ఉండాలని ప్రతి కష్టంలో గానీ సుఖంలో గాని వారి కుటుంబ మహిళగా ఉండాలని మహిళా పోలీసులకు తెలియపరచడం జరిగింది. మీ పరిధి లో గిరిజన మహిళకు ఒక కుటుంబ సభ్యురాలుగా మీరు ఎల్లప్పుడూ వారితో ఉండి వారికి సహకరించి వారి అభ్యుదయానికి తోడ్పడాలని ప్రతి గ్రామీణ మహిళ పోలీసులకు చెప్పడం జరిగింది. గ్రామాలలో ఉన్న గిరిజన పిల్లలు అందరికీ ప్రభుత్వం నుండి లభించే పోస్టుగా ఆహారాలు విద్య వైద్య అందించే సౌకర్యాలు వాటిపై గిరిజనులు మహిళలందరికీ చెప్పి అవగాహన కల్పించాలని మరియు లిగంజాయి సారాయిలి పై కలిగే నష్టాలు గురించి అవగాహన కల్పించి వాటి వల్ల కలిగే అనర్థాలు గురించి తెలియపరుస్తూ. ప్రతి గ్రామంలో గిరిజన మహిళలు ఎప్పటికప్పుడు మీటింగ్లు పెట్టి వారి యొక్క సమస్యలు తెలుసుకుని తక్షణమే నాకు తెలియపరచవలసిందిగా వారికి ఆయన సూచించారు.